# నైట్ గేమ్ సీక్రెట్

కోనేరు ఆదినారాయణరావు

''అమ్మా... అమ్మా... అక్కొచ్చేసిందే!''

హాల్లో కూర్చున్న వసుంధర, మాధవీలత హుషారుగా అరిచారు.

అది విని బిలబిలమంటూ అంతా లోపల్నుంచి వచ్చేసారు.

సూట్‌కేస్‌తో నిలబడ్డ శ్రావణి అందరి వైపూ చూసింది.

బంధుగణంతో ఇల్లంతా సందడిగా వుంది. రంగులతో తీర్చిదిద్దిన డెకరేషన్స్, తోరణాలు, పసుపుగడపలు, అందాల ముగ్గులు... ఆనందంతో మనసు ఉప్పొంగిపోయిందామెకి.

అందరూ శ్రావణి వంకే అపురూపంగా చూస్తున్నారు.

''అమ్మా..'' పరుగున వచ్చి తల్లిని చుట్టేసింది శ్రావణి.

''వస్తావో రావోననుకొని నీకోసం రోజూ పడిగాపులే..'' కూతుర్ని అక్కున చేర్చుకుంటూ అందామె.

ఈ ఆర్భాటానికంతా కారణం-

మరో రెండ్రోజుల్లో..దసరా పండగ!


శ్రావణి తండ్రి రాంగోపాల్ పెద్ద బిజినెస్ మ్యాన్. ఏడుగురు సంతానం. అందరికీ పెళ్ళిళ్ళయి సెటిలయ్యారు.

హైదరాబాద్‌లో ఉంటోంది శ్రావణి. ఆమె భర్త కరుణాకర్... మామూలు గవర్నమెంటు ఉద్యోగి.

రాంగోపాల్ ఇంట్లో ప్రతి ఏటా సంక్రాంతి పండగలాగానే దసరా పండగ మహోత్సవంలా జరుగుతుంది.

ఆరోజు అక్కడికి అందరూ చేరాల్సిందే!

ఆ ఇంట్లో ఏడాదంతా తనివితీరా జ్ఞాపకం చేసుకొనే



వేడుక అది. ఉత్సాహంగా, ఉత్తేజంగా, మరపురాని రోజులా జరిగే పండగ అది.

ఆరోజు ఆ ఇంట్లో ఒక జంటని కూచోబెట్టి లక్ష్మీపూజ వారి చేత చేయిస్తారు. సదరు జంటకి భారీగా నగలూ, బట్టలూ, బహుమతులెన్నో చదివిస్తారందరూ.

ఆ జంట ఎవరన్నది లక్కీడిప్ ద్వారా ఎంపిక చేస్తారు. ఈ వేడుక చూడ్డానికి చుట్టుప్రక్కల ఇళ్ళవాళ్ళు కూడా తరలివస్తారు.

అయితే ఈ వేడుకకి శ్రావణి రావడం... పెళ్ళయ్యాక ఇదే మొదటిసారి.

కరుణాకర్, శ్రావణిలది లవ్ మ్యారేజ్. పెళ్ళికి తల్లిదండ్రులు అంగీకరించకపోయినా సరే, అందర్నీ వదులుకొని వెళ్ళి కరుణాకర్‌ని పెళ్ళి చేసుకుంది ధైర్యంగా శ్రావణి.

కొంత కాలానికి శ్రావణి పేరెంట్స్ ఓ మెట్టు దిగి వచ్చారు. ఇంటికి రమ్మని బ్రతిమలాడారు.

కానీ కరుణాకర్ ఒప్పుకోలేదు.

దసరాకి వెళదామని భర్తని బ్రతిమలాడింది శ్రావణి. వేడుకుంది. అలిగింది. ఏడ్చింది.

అయినా అతడి మనసు కరగలేదు.

రాత్రి పడక గదిలో వయ్యారాలు చిలికించింది. అతడి తనువులోని అణువణువూ మీటింది. అనేక విధాల సంతృప్తి పరిచింది.

ఏ పాచికా పారలేదు. అయినా ప్రయత్నం మానలేదు శ్రావణి.

చివరికి కరుణాకర్‌కి విసుగొచ్చి వెళ్ళమన్నాడామెను! తను మాత్రం ససేమిరా రానన్నాడు.

A అడల్ట్స్ ఓన్లీ కథ!

శ్రావణి వచ్చేసింది.

★★★

''శ్రావణీ! మరిదిగారు దసరాకి వస్తానన్నారా?'' అడిగింది చిన్నక్క.

తలస్నానం చేసి జుట్టు ఆరబెట్టుకుంటున్న శ్రావణి ఏదో ధ్యానంలో తలూపింది.


వెనుక నుంచి బావగార్ల టీజింగ్ వినిపించింది.

''ఏం మరదలు పిల్లా... సరదాగా ఓ బెట్ కట్టుకుందామా? మేముగానీ గెలిస్తే నువ్వు మమ్మల్ని సినిమాకి తీసుకుపోవాలి. నువ్వు గెలిచావనుకో తలా ఓ పట్టు చీర కొనిపెడ్తాం''

దాంతో వారి భార్యలు సత్యభామలై, ''ఏనిటీ... మరదలికి పందెం మీద పట్టు చీరలు కొనిపెడ్తారా? ఎన్నాళ్ళ నుంచో పోరుతూ మీకు బండచాకిరీ చేసి పెడ్తున్న మమ్మల్నొదిలి పెట్టి మీ మగబుద్ధి పోనిచ్చుకున్నారు కాదు'' ముక్తకంఠంతో దండెత్తారు.

''అయ్..బాబోయ్'' అంటూ అక్కడ్నుంచి పరుగు తీసారు వారు.

ఈలోగా చెల్లెళ్ళిద్దరూ మెల్లిగా చేరారు శ్రావణి దగ్గరకు.



''అక్కా..'ఆ' టైంలో బావగారెలా ఉంటారే?''. 'ఆ' అన్నచోట నొక్కి గుసగుసగా అడిగింది మాధవీలత శ్రావణిని.

ఒక్కసారిగా తమ రోజువారీ రాత్రివేళ రస ఘట్టం కదలాడింది శ్రావణి కళ్ళ ముందు.

సిగ్గుతో ఆమె ముఖం గులాబీ రంగులోకి మారింది.

''చెప్పవే అక్కా...మాకూ పెళ్ళిళ్ళయ్యాయి కదా! పైగా..నీ పెళ్ళయ్యాక ఇదే మనం మొదటిసారి కలుసుకోవడం. సిగ్గెందుకు? చెప్పవా..ప్లీజ్..ప్లీజ్'' అక్క మెడ చుట్టూ చేతులేసి గోముగా అడిగింది వసుంధర.

శ్రావణి బుగ్గల్లో పాలపుంతలు పొంగి పొర్లాడాయి.

బుంగమూతి పెట్టి, చిరుకోపంతో, ''సరే..మా సరస మందిర రసలీలల్ని చెబుతాను. అనక మీ విషయాలు కూడా చెప్పాలి మరి! ఆ..'' అంది.

''ఓ..య్యస్స్! నువ్వొద్దన్నా చెప్పేస్తాం! మాకేం సిగ్గనుకున్నావా?'' ఇద్దరూ ఒకేసారి ఉత్సాహంగా అన్నారు.

చెప్పడం మొదలుపెట్టింది శ్రావణి-

''ఆయన ఆఫీసు నుండి ఐదున్నరకల్లా ఇంటికొచ్చేస్తారు. రాగానే వేడి వేడి కాఫీ కలిపి ఇస్తాను. ఆయన కాసేపు రిలాక్సయి, స్నానమదీ చేసి బాల్కనీలోకెళ్తారు. పక్కింటి జోగారావుగారితో చెస్, క్యారమ్స్ లాంటివి ఆడుతూ అవీ, ఇవీ మాట్లాడుకుంటారు. ఈలోగా నేను వంట పని పూర్తి చేసి, ఫ్రెష్‌గా స్నానం చేసేస్తాను. రాత్రి తొమ్మిదింటికి భోజనానికి కూర్చుంటాం. ఆ తర్వాత పదకొండు దాకా టీవీ చూస్తాం. సరిగ్గా పదకొండు గంటలకి బెడ్‌రూంలోకెళ్తాం. టైంపీస్‌లో ఒంటిగంటకి అలారం

## కనిపించుట లేదు

**తెలుగులో మంచి పెర్ఫామెన్స్ ఇచ్చి సీతారామయ్యగారి మనవరాలు లాంటి సినిమాల్లో నటించిన మీనా, టెండర్ టచ్ థైస్ రంభ, సెక్సీ నవ్వుల రోజా తదితర హీరోయిన్లు తెలుగు సినిమాల్లో ఈమధ్య బొత్తిగా కనిపించడం లేదు. మీకే సినిమాలోనైనా కనిపిస్తే తెలియచేయగలరు-అంటూ ఈమధ్య కొందరు సినిమా శాల్తీలు జోకుతున్నారు.**

**నిజమే ఈ తారలేమైపోయారో?**

**-విరజ**

పెట్టి, పాలు తాగి పడుకుంటాం..'' అని చెప్పి ఆపేసింది.

అప్పటివరకూ అక్క చెప్పేదంతా వింటూ, ఉత్సాహంగా 'ఊ' కొడుతూ ఎగ్జయిట్ అవుతున్న ఇద్దరు చెల్లెళ్ళూ ఒక్కసారిగా ఉలిక్కిపడి-

''ఏంటేంటీ..ఉత్తినే.. ప..డు..కుం..టా..రా?'' ఆశ్చర్యంగా అన్నారు.

''అవును'' చిర్నవ్వు నవ్వింది శ్రావణి.

''ఏయ్..సరిగ్గా చెప్పు'' ముద్దుగా కసురుకుంది వసుంధర.

''చెబుతున్నాను కదా..మధ్యలో అనవసరంగా కంగారుపెడ్తారెందుకు?''

''సరె సరే... నువ్వేం అడక్కు'' వసుంధరని ఆపింది మాధవీలత.

''ఊ..ఎక్కడిదాకా చెప్పాను? ఆ..పదకొండింటికి పడుకొంటామా. అలారం ఒంటి గంటకి కేకలేస్తుంది. అది విని ఎవ్వరైతే ముందు లేచి రెండోవార్ని నిద్ర లేపుతారో ఆ రెండో వ్యక్తి ఆరోజు యాక్టివ్ పార్ట్ తీసుకోవాలి. సో..మొదటి వ్యక్తి ఆ రేయి హాయిగా ఆనందాన్ని జుర్రుకుంటూ..కమకమ్మగా..'' ఆపేసింది శ్రావణి.

''అబ్బో..ఇదేదో..భలేగా ఉందే..'' ఉప్పొంగిపోతూ వసుంధర అంది.

''ఒకవేళ ఇద్దరికీ ఒకేసారి మెలకువ వస్తే?'' ఠక్కున తన సందేహాన్ని బయటపెట్టింది మాధవీలత.

''టాస్ వేస్తాం..''

''ఆ పనేదో అలారం పెట్టుకొనే బదులు చేయొచ్చుకదా?''

''కాదు. రొమాన్స్‌కి ముందూ, తర్వాత కాస్తంత రెస్ట్ అనేది వుంటే అసలు పని ఇంకాస్త హుషారుగా, మజాగా సాగుతుందని మా ఎక్స్‌పీరియన్స్‌లో తెలిసింది.''

''నిజంగా ఈ పద్ధతేదో చాలా బాగుండేటట్టుందే శ్రావీ? రాత్రి పూట మా మధ్య రోజూ ఇదే గొడవ...ఎవరు ముందు ప్రారంభించాలి

అని! ఒక్కోసారి అలగడం, చాప, దిండు తీసుకొని దూరంగా పడుకోవడం కూడా జరుగుతోంది'' వసుంధర అంది.

''మా ఆయనైతే మరీ ఘోరమే. బకాసురుడిలా మెక్కి, బండలా మంచ మెక్కి గురకలు పెడుతూ మరీ నిద్రపోతుంటాడు. పగలంతా బండచాకిరీ చేసిన ప్రాణంగదా! ఇంటిచాకిరీ, 'ఒంటి చాకిరీ' అంతా నేనే చేయాలి. హు..నా బతుకే ఓ చాకిరేవయిపోయింది'' మాధవీలత వాపోయింది.

దీనంగా చెప్పిన ఆమె తీరుకి పగలబడి నవ్వసాగారు వసుంధర, శ్రావణి.

ఎప్పట్నుంచి వింటున్నారో... వెనుక నుంచి శ్రావణి అక్కలిద్దరు కూడా తమలో తాము ముసిముసిగా నవ్వుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయారు.

రాత్రయింది. భోజనాలయ్యాక అందరూ కాసేపు ఏవేవో కబుర్లు చెప్పుకున్నారు. జోకులు వేసుకున్నారు. పిల్లలంతా ఆడీ ఆడీ అలిసిపోయి పడుకున్నారు.

పెద్దవాళ్ళు కూడా ఎవరి గదుల్లోకి వాళ్ళు దూరిపోయారు. కరుణాకర్‌ని తల చుకొంటూ శ్రావణి తన తల్లి దగ్గర పడుకుంది.

అంతలో...

బయట ఏదో అలికిడి వినిపించడంతో అటు విన్నది.

''తాతయ్యా..ఒన్ రుపీ కాయిన్ ఉంటే ఇవ్వు'' అది పెద్దక్క గొంతు.

''కాయినెందుకమ్మా? పది రూపాయల నోటుంది. ఇంద తీసుకో''

''అబ్బా..నోటు వద్దులే తాతయ్యా... కాయినే ఇవ్వు''

అప్పుడే..హడావుడిగా పక్క గది తలుపు తడుతూ అడుగుతోంది మరో గొంతు-

''వదినగారూ... మీ దగ్గర పావలా బిళ్ళగానీ, అర్ధరూపాయి బిళ్ళగానీ వుంటే ఓసారి ఇస్తారా. ఇప్పుడే ఇచ్చేస్తాను.''

అది చిన్నన్నయ్య భార్య గొంతు.

ఆ మాటలన్నీ విని శ్రావణి తెల్లబోయింది.

అప్పుడు గుర్తొచ్చిందామెకి-

కొద్దిసేపటి క్రితం హాల్లో టీవీ ఆఫ్ చేసి అందరూ ఎవరు గదుల్లోకి వారు వెళ్ళిపోయారనగా, టీవీ మీదున్న అలారం క్లాక్‌ని పెద్దన్నయ్య భార్య తనతోపాటు తీసుకెళ్ళడం!

'మైగాడ్..ఇంత త్వరగా ఈ నైట్ గేమ్ సీక్రెట్ వీళ్ళవరకూ పాకిపోయిందా?'

చాలాసేపటి వరకు ఆశ్చర్యంలోంచి తేరుకోలేకపోయింది శ్రావణి.

అప్రయత్నంగా ఆమెకు నవ్వొచ్చింది. తెరలు తెరలుగా నవ్వసాగింది.

తల్లి ఉలిక్కిపడి లేచింది.

''శ్రావీ! ఏమయింది..ఎందుకలా నవ్వుతున్నావ్?''

నవ్వుతూనే తల అడ్డంగా ఊపింది శ్రావణి..ఏమీ లేదన్నట్లు.

★★★

''రేపే దసరా పండగ! ఏమ్మా కరుణ వస్తాడా? ఈసారి లక్కీడిప్ లేకుండా మీ చేతుల మీదుగా పూజ చేయించాలనుకుంటున్నాం, అతడే వస్తాడా... లేక మేం వెళ్ళి తీసుకురావాలా?'' అడిగారు రాంగోపాల్.

తల దించుకుంది శ్రావణి.

''లేదు నాన్నా! ఆయన తప్పకుండా వస్తారు. రేపే రావొచ్చు'' తడబాటుగా చెప్పింది.

అయినా ఆమె మనసులో ఏదో జంకు, అలజడి.

శ్రావణి వాలకం తల్లి అనుమానాన్ని బలపరిచింది.

భర్తని లోపలికి తీసుకెళ్ళి ఏదో చెప్పింది. 'సరే' నన్నట్లుగా తలూపాడాయన.

శ్రావణి యాంత్రికంగానే నవ్వుతూ, తుళ్ళుతూ ఆ ఇంట్లో తిరుగుతోంది. మనసు కరుణాకర్ గురించే పరిపరివిధాల ఆలోచిస్తోంది. కళ్ళు అతడి కోసమే ఎదురుచూస్తున్నాయ్.

అంతమందిలో ఉన్నప్పటికీ తాను ఒంటరినన్న భావం ఆమెకి మరింత దుఃఖాన్ని కలిగిస్తోంది. ఆరోజు కూడా కరుణాకర్ రాలేదు. ఆ రాత్రి నిద్రపట్ట లేదు శ్రావణికి.

మర్నాడు- శ్రావణి వంటగదిలో అందరితో కలిసి పనిలో వుంది.

''శ్రావీ..ఓ శ్రావీ..మీ ఆయనొచ్చాడే..''

చిన్నక్క కేక శ్రావణి చెవుల్లో అమృతాన్ని పోసింది. దిగ్గున లేచి బయటకి లేడి పిల్లలా పరిగెట్టింది. ఇంటిల్లిపాదీ కొత్తల్లుడ్ని చూడ్డానికి ఉన్న ఫళాన ఉరుకులు, పరుగులు తీసారు.

కారులోంచి దిగుతున్నాడు కరుణాకర్. ఆ వెనకే అతడి తల్లిదండ్రులూ, రాంగోపాల్ దిగారు. సంతోషం, దుఃఖం ఒకేసారి కమ్ముకురావడంతో..శ్రావణికి జలజల కన్నీళ్ళు చెక్కిళ్ళ మీదకి జారాయి.

ఆ రాత్రి-

లైటార్పి వచ్చి భర్త కౌగిలిలో గువ్వలా ఒదిగిపోయింది. అతడి చెవిలో ఏవేవో గుసగుసలాడింది తమకంతో శ్రావణి. ఈమధ్య గాప్ వలన, వేరే ప్రదేశం కావడం వలనేమో కరుణాకర్‌కి వెంటనే మూడ్ వచ్చేస్తోంది.

''మనం అర్జంటుగా ఈ టైంపీస్, టాస్‌లూ... వదిలి వేరే కొత్తపద్ధతి ఏదైనా కనుక్కోవాలి. మన నైట్ గేమ్ సీక్రెట్ ఇక్కడ అందరికీ తెలిసిపోయింది. కాబట్టి మనకు వెరయిటీగా వుండేందుకు మరో..'' అంటూ ఇంకేదో చెప్పబోతున్న శ్రావణిని..

''వెరైటీ..పద్ధతులు..సీక్రెట్స్..ఇవన్నీ గురించి రేపంతా తీర్గా ఆలోచిద్దాంలే. ముందుగా రొటీన్ సంగతే చూద్దాం. ఎందుకంటే ఈ మధ్యంతా డ్యూటీలో లేనుగా. రుసరుసలాడుతుంది మనసు.''

ఆమెని మరిక మాట్లాడనీయకుండా తన వైపు సడన్‌గా లాక్కున్నాడు కరుణాకర్. తన చేతులకు, పెదవులకు వెంటనే పని కల్పించాడు.

శ్రావణి తన్మయత్వంలో తనకు తానుగా ఒక్కొక్క అందాన్ని అతడికి అందిస్తుండగా కరుణాకర్ ఆత్రంగా, ఆబగా వాటిని అందిపుచ్చుకుంటున్నాడు. ఆటలాడుకుంటున్నాడు.

అలా వారిద్దరూ స్వర్గం వైపు పరుగులు పెట్టారు.

☆

